www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి ఈ నెల 26 జరగనున్న తన కుమారుడు సూర్య ఎంగేజ్మెంట్‌కి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు

యాదాద్రి భువనగిరి మంగళవారం 25, నవంబర్ 2025 ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి సంపుటి : 01 సంచిక: 184 పేజీలు: 08 వెల: 5/

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

- రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

అయోధ్య,నవంబరు 24(వార్త వేదిక సూర్య): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను



దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక-సాంస్కృతిక-ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా మిగతా 2లో..



## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి

కరీంనగర్,నవంబరు 24(వార్త వేదిక సూర్య): పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో మిగతా 2లో..



## తెలంగాణ నొయిడాగా కొడంగల్

- ఎడ్యుకేషనల్ హబ్‌గా కొడంగల్
- కొడంగల్ మండలంలో సిమెంట్ పరిశ్రమ
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



కొడంగల్,నవంబరు 24 (వార్త వేదిక సూర్య): 2034 నాటికి దేశంలోనే ఒక ఆదర్శవంతమైన శాసనసభ నియోజకవర్గంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుకుందా మని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గడిచిన 70 ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం వచ్చిందని, దేశం నలుమూలల నుంచి ఇక్కడికొచ్చి చూసేలా అభివృద్ధి చేసుకుని ఆదర్శ వంతంగా నిలబెడుదామని చెప్పారు. ముఖ్యమంత్రి కొడంగల్ నియోజక వర్గంలో పర్యటించారు. కొడంగల్‌లో హరేకృష్ణ సంస్థ వారి ఆధునిక అల్పాహార వంటశాల (సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్)ను పరిశీలించారు. అనంతరం అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిడ్ డే కిచెన్ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఇదే సందర్భంగా నియోజకవర్గంలో రూ. 103 కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేసి సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు చెక్కులు, చీరలను పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కొండగల్‌ను ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి సంబంధించి ప్రణాళికలను ఆవిష్కరించారు.

ఆడబిడ్డలు సంతోషంగా, ప్రశాంతంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికా భివృద్ధి సాధిస్తుందన్న విశ్వాసంతోనే వారిని ఆదుకోవడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి ప్రధానమైన విద్య, నీటి పారుదల రంగం అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు కొడంగల్ ఒక ప్రయోగశాలగా ఎంచుకున్నాం.

ఇంట్లో అమ్మ ఏ విధంగా ఆలోచన చేస్తుందో, అదే విధంగా అక్షయపాత్ర సహకారంతో నియోజకవర్గంలోని 312 పాఠశాలల్లో చదువుకుంటున్న 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం అల్పాహారం పెడుతున్నాం. ఏ ఒక్క విద్యార్థి ఆకలితో బాధ పడకూడదు. ఆకలితో చదువుపై శ్రద్ధ కోల్పోవద్దని విద్యార్థులకు ఆల్పాహారం పెట్టాలని నిర్ణయించాం. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రవేశపెడుతున్నాం. మిగతా 2లో..

## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

- ఆయుధాలు వీడుతామని ప్రకటన
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతలు

విజయవాడ,నవంబర్24(ఆర్ఎన్ఎ): వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలోఆయుధాలను



వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు మిగతా 2లో..

### మరో 15మంది మావోల లొంగుబాటు

మావోయిస్టలలొంగుబాటు కొనసాగుతోంది తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగి పోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్‌లో



చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

## రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం..

- బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం
- కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం
- 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రయారం
- వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
- బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,నవంబర్24(వార్త వేదిక సూర్య): బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే మిగతా 2లో..



## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్,నవంబర్24(వార్త వేదిక సూర్య): జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ మిగతా 2లో..

## రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ

- 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణి
- అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఘనంగా నిర్వహించాలి
- మంత్రులు, ఎమ్మెల్యేలకు ముందస్తుగా సమాచారం అందించి సమన్వయం చేసుకోవాలని చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కు డిప్యూటీ సీఎం ఆదేశం
- జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,నవంబరు 24 (వార్త వేదిక సూర్య): అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరిగే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్య తో పాటు గ్రామ సమాఖ్యలో ముఖ్యులందరూ హాజరయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేసింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఒక నమ్మకం, ధైర్యం వచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు దఫాలుగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. ఈనెల 25న మరో మారు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంచబోతున్నామని వివరించారు. మిగతా 2లో..



## రాజ్ భవన్‌లో గవర్నర్‌తో రైతు కమిషన్ బృందం భేటీ

- పత్తి రైతుల సమస్యలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దృష్టికి తీసుకెళ్లిన రైతు కమిషన్.
- సీసీఐ రూల్స్ పత్తి రైతులను పరేషాన్ చేస్తున్నాయి.
- మొన్నటి వరకు మొంథా తుఫాన్ను ఎదుర్కొన్న పత్తి రైతుకు.. సీసీఐ నిబంధనలు తలనొప్పిగా మారాయి.
- కేంద్రం విడుదల విత్తన చట్టం ముసాయిదా -2025 పై అభ్యంతరాలు

హైదరాబాద్,నవంబరు 24 (వార్త వేదిక సూర్య): రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో రైతు కమిషన్ బృందం భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గవర్నర్ దృష్టికి కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాములు నాయక్, భవానీ రెడ్డి, భూమి సునీల్ తీసుకెళ్లారు. రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా తెరిచిందని, అంతేకాదు పత్తి రైతులు పత్తి అమ్ముకోవాలన్నా కేంద్రం కొత్తగా మిగతా 2లో..



## గౌరవెల్లి సహా.. తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇవ్వండి

- కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శిని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్..

న్యూఢిల్లీ: తెలంగాణలో గౌరవెల్లి సహా.. ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు త్వరగా పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని.. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖల కార్యదర్శి తన్మయికుమార్‌ను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సెక్రెటరీ కోఆర్డినేషన్ డా.గౌరవ్ ఉప్పల్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్.. ఢిల్లీలో తన్మయికుమార్‌ను కలిశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న నీటిపారుదల ప్రాజెక్టులు, వాటికి సంబంధించిన అనుమతులపై చర్చించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం మే 2025లో ఇచ్చిన 'వనశక్తి' తీర్పును ఇటీవల వెనక్కి తీసుకుందని.. దీనిపై న్యాయసలహా తీసుకొని.. అనుమతుల మంజూరు చేస్తామని తన్మయికుమార్ చెప్పినట్టు మంత్రి వివరించారు. ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మిగతా 2లో..



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఆరుగురు దుర్మరణం

చెన్నై,నవంబర్24(వార్త వేదిక సూర్య): తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మిగతా 2లో..

SCAN ME

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## రాజ్ భవన్‌లో గవర్నర్‌తో రైతు కమిషన్ బృందం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలని నిబంధన పెట్టడంతో అమాయక రైతులు ఇబ్బందులు పడ్తున్నారు. దానికి తోడు ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే ననే కండిషన్ కూడా రైతుకు తలనొప్పిగా మారిందని గవర్నర్‌కు కమిషన్ వివరిం చింది. ఈసారి రాష్ట్రంలో 48 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. అధిక వర్షాలు, మొంథా తుఫాన్ వల్ల పత్తి రైతులు తీవ్ర నష్టపోయారు. తుఫాన్ ను ఎదుర్కొని సాగుచేసిన పత్తి రైతుకు సీసీఐ నిబంధనలు పరేషాన్ చేస్తున్నాయని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి గవర్నర్కు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుండి కమిషన్ కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్నాయని.. రైతుల విన్నపాన్ని కమిషన్ బృందం.. తమరి దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కేంద్రం విడుదల చేసిన విత్తన చట్టం ముసాయిదా -2025 పై అభ్యంతరాలు వున్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్ర రైతాంగం, రైతు సంఘాల నేతలు.. కేంద్ర విత్తన చట్ట ముసాయిదా-2025 పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు గవర్నర్ దృష్టికి కమిషన్ తీసుకెళ్లింది. పత్తి రైతుల విషయంలో కమిషన్ ఇచ్చిన వినతిపత్రానికి గవర్నర్ సానుకూలంగా స్పందించారు. సీసీఐ విషయంలో కేంద్రంతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఇక విత్తన చట్టం ముసాయిదా విషయంలో వివరాలతో మరోసారి కలవాలని గవర్నర్ కోరినట్లు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్లు అద్భుతంగా నిర్వహించారు. ప్రతి మండలం నుంచి సమాచారం అందింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. నాణ్యతతో కూడిన మంచి డిజైన్లు కలిగిన చీరలను పంపిణీ చేశారని మహిళా మణులు ఆనందం వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు చేరవేయడంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవంతం చేసినందుకు కలెక్టర్లు అందరిని అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

### గౌరవెల్లి సహా.. తెలంగాణ ప్రాజెక్టులకు

## త్వరగా అనుమతులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేస్తే.. ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే అవకాశాలు పెరుగుతాయని కార్యదర్శికి వివరించినట్టు మంత్రి తెలిపారు. కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ విదేశాల్లో ఉన్న కారణంగా.. తన్మయికుమార్‌ను కలిసి.. ప్రాజెక్టుల అనుమతుల గురించి చర్చించినట్టు చెప్పారు.

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మిదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యానం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించు కుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళు_న్న ఓ ప్రైవేటు బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమ య్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

### కీలక సమాచారం రాబట్టిన పోలీసులు

**హైదరాబాద్,నవంబరు 24(వార్త వేదిక సూర్య):** ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్కులతో పాటు అన్నింటిపై పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చెలలెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రిప్టో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. 1లీశి।బి యాప్ మాత్రమే కాకుండా ఇతర యాప్‌ల ద్వారా కూడా డబ్బులు సంపాదించినట్లు తేలింది.




పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిటి వారెంట్ దాఖలు చేశారు. పలువురు నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరపనున్నారు. పిటి వారెంట్ ద్వారా మరోసారి విచారణకు సిద్ధమవుతున్నారు.

## తెలంగాణ నొయిడాగా కొడంగల్

(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్ నియోజకవర్గాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చుతున్నాం. మెడికల్ కాలేజీ, వెటర్నరీ, వ్యవసాయ కాలేజీ, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఫిజియో థెరఫీ, ఇంజనీరింగ్ కాలేజీ, ఏటీసీ, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు రాష్ట్రంలో





ఇప్పటివరకు లేని సైనిక్ స్కూల్‌ను కొడంగల్‌లో ప్రారంభించు కోబోతున్నాం.

రేపటితెలంగాణ పునర్నిర్మాణంలో కొడంగల్ పిల్లలను భాగస్వామ్యం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. 5వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్‌ను నిర్మించుకుంటున్నాం. గొప్ప చదువు చదవాలంటే కొడంగల్ వెళ్లే విధంగా తీర్చిదిద్దాలని క్యాంపస్‌ను నిర్మిస్తున్నాం. 16 నెలలు తిరిగే లోపు అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నాం. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్, మక్తల్, నారాయణపేట ప్రాంతాలను కృష్ణా నదీ జలాలతో తడపాలని, ప్రతి ఎకరాకు నీరివ్వాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించుకోవడమే కాకుండా దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పించాం. భూ సేకరణ విషయంలో 95 శాతం రైతులు స్వతంత్రంగా ముందుకొచ్చి ప్రాజెక్టులు కట్టాలని భూములిచ్చారు. రేపు మంత్రివర్గంలో ఆమోదం పొందితే మూడు నెలల్లో పనులు ప్రారంభమవుతాయి. రైతులు అడిగిన ఇండ్లు, నష్టపరిహారం ఇచ్చాం. లగచర్ల, హకీంపేట, పోలెపల్లి ప్రాంతంలో రైతులు ముందుకొచ్చి ఇస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలను స్థాపించి లగచర్ల పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తున్నాం. కొడంగల్ ఒక గొప్ప పారిశ్రామిక కేంద్రంగా, దేశ రాజధాని ఢిల్లీ పక్కన నొయిడా అభివృద్ధి చెందినట్టుగా, తెలంగాణ నొయిడాగా తీర్చిదిద్ది కొడంగల్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొస్తాం. ఇక్కడి పిల్లలకు విద్యతో పాటు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే ప్రణాళికలు చేస్తున్నాం.

ఇక్కడ పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే రైల్వే లైన్ కావాలి. అందుకే వికారాబాద్ - కృష్ణా రైల్వే లైన్ (వికారాబాద్, పరిగి కొడంగల్ నారాయణపేట, మక్తల్) నుంచి కర్నాటక రాష్ట్రానికి రైలు మార్గం కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేశాం. 70 ఏండ్లుగా వత్తులేసుకుని ఎదురుచూస్తున్న రైల్వే లైను పనులు తొందరలోనే మొదలుపెట్టబోతున్నాం. ఇక్కడ ఉన్న సున్నపు గునులను దృష్టిలో పెట్టుకుని కొడంగల్ మండలంలో తొందరలోనే సిమెంట్ పరిశ్రమను పెట్టి ఇక్కడ ఉద్యోగాలు కల్పించబోతున్నాం.

రాష్ట్రంలో కోటి మంది మహిళలకు పంపిణీ చేయడానికి కోటి చీరెలను సారెగా నాణ్యత కలిగిన చీరలను అందిస్తున్నాం. ప్రతి ఆడబిడ్డకు చీర అందాలి. ప్రతి ఆడబిడ్డ ఇంటికెళ్లి చీర అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో బడి, గుడి, తాగడానికి మంచినీరు, ఇందిరమ్మ ఇండ్లు.. కావాలి. ఇలాంటి పనులు చేయాలంటే రాబోయే సర్పంచు ఎన్నికల్లో మంచి వారిని గెలిపించుకోవాలి.. అని ముఖ్యమంత్రి పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని 300 కోట్ల రూపాయల చెక్కును అందించారు. అంతకుముందు మహిళా శక్తి పథకంలో భాగంగా మద్దూరు మండల మహిళా సమాఖ్య సౌజన్యంతో నడపనున్న బస్సుకు ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

### రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్

### కొడంగల్ పర్యటనలో సింఎం రేవంత్ వెల్లడి

**కొడంగల్,నవంబర్24(వార్త వేదిక సూర్య):**

రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు. సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో పల్లె వెలుగు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.

## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేం దుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకు రావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

## రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం..

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బడ్జెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 29న దీక్షాదివస్‌ను విజయవంతం

### జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం

### బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపు

**సూర్యాపేట,నవంబర్24(వార్త వేదిక సూర్య):**

ఈనెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశ నిర్వహించిన అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో.. అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరి పోసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆరోజే కీలకమని పేర్కొన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్ర మెడలు వంచిండని జగదీశ్ రెడ్డి అన్నారు. ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఉద్యమం ఉవ్వెత్తున లేచి.. అన్ని రంగాలు ఐక్యతతో కలిసి వచ్చినాయన్నారు. అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి దీక్షదివాస్‌కు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రాష్టానికే ఆదర్శంగా సూర్యాపేటలో దీక్షదివాస్ ను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు..కేవలం డబ్బు సంపాదనే రేవంత్ లక్ష్యమని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. అందుకే పెద్ద ఎత్తున భూ కుంభకోణాలకు పాల్పడుతున్నాడని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని తెలిపారు. ఇండస్ట్రియల్




కార్పొరేషన్ కు కేటాయించిన భూముల్లో ప్రభుత్వ మోసం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కోకాపేటలో ఎకరం 100 నుంచి 170 కోట్లు వేలంలో విక్రయించినట్లు చెబుతున్న ప్రభుత్వం.. ఇప్పుడు అదే ప్రాంతంలో అతి తక్కువ ధరకు విక్రయించడంలో అర్థమేంటి అని ప్రశ్నించారు. ప్రజాధనం దోచుకోవడం పైనే రేవంత్ సర్కార్ దృష్టి పెట్టిందని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ భూముల కుంభకోణంపై వచ్చే ప్రభుత్వంలో విచారణ తప్పదని హెచ్చరించారు. ప్రజల ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న వారు ఎవరైనా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. భూ కుంభకోణంలో సహకరించిన వాళ్లంతా జైలుకు వెళ్లక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. ధాన్యం కొనుగోలులో చాలా గోల్ మాల్ జరుగుతుందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఐకేపీ సెంటర్లలో సరిగ్గా ధాన్యం కొనడం లేదని తెలిపారు. మ్యాచర్ వస్తలేదని రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. దళారుల చేతుల్లో రైతులు తీవ్రంగా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ 2014 ముందున్న సమస్యలే తలెత్తుతున్నాయని అన్నారు. బీసీలను పెద్ద ఎత్తున మోసం చేసిన పార్టీ కూడా కాంగ్రెస్సే అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. తెలిసే మోసం చేసి.. తప్పించుకునేందుకు సాకులు వెతుకుతుందని అన్నారు. కొండ నాలుకకు మందేస్తే.. ఉన్న నాలుక ఊడిన చందంగా ఉంది బీసీల పరిస్థితి అని విమర్శించారు. ःఅ రిజర్వేషన్లు పెంచుతామని ఉన్న రిజర్వేషన్లు పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకు అనేక చోట్ల ःఅ లకు జీరో రిజర్వేషన్లు రావడమే నిదర్శనమని అన్నారు. బీసీల కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తదని జగదీశ్ రెడ్డి అన్నారు. బీసీలతో పాటు అన్ని రంగాల ప్రజల్లో కాంగ్రెస్ పై వ్యతిరేకత పెరిగిందని తెలిపారు. కేసీఆర్ ని వదులుకున్నామన్న భావన అందరిలో కలుగుతుందని అన్నారు. స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ విజయకేతనం తప్పదని స్పష్టం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## గండిపేట నూతన ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్‌లో జిల్లా ఎక్సయిజ్ సూపరిండెంట్ కార్యాలయ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేస్తామని హామీ**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 14 ఎక్సయిజ్ స్టేషన్లలో భాగంగా గండిపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్‌ను బండ్లగూడ జాగీర్‌లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విస్తరిస్తున్న



డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ఎక్సయిజ్ శాఖను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఈ లక్ష్యంతో నూతన ఎక్సయిజ్ స్టేషన్ల ఏర్పాటు, కొత్త సిబ్బంది నియామకం చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే, శంషాబాద్‌లో జిల్లా ఎక్సయిజ్ సూపరిండెంట్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎక్సయిజ్ సూపరిండెంట్ కృష్ణప్రియ, డిప్యూటీ ఎక్సయిజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేవేందర్ రావు తదితరులు అధికారులు పాల్గొన్నారు.


## ఆధ్యాత్మికోత్సాహంతో ముందుకు సాగుతున్న అయ్యప్ప స్వాములు

**అయ్యప్ప కటాక్షంతో నిరాటంకంగా సాగుతున్న సువర్ణభూమి పాదయాత్ర**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): సువర్ణభూమి శబరిమల మహా పాదయాత్రలో భాగంగా కాటేదాన్ అయ్యప్ప దేవాలయం నుండి శుభారంభం చేసిన 32 మంది స్వాములు, తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను విజయవంతంగా దాటి సోమవారం కర్ణాటక రాష్ట్రంలో అడుగుపెట్టారు. కర్ణాటక సరిహద్దులో ప్రత్యేకంగా నిర్వహించిన పూజల్లో పాల్గొన్న






స్వాములు, చాముండేశ్వరి అమ్మవారి దివ్యదర్శనం కోరుకుంటూ తమ పాదయాత్రను మరింత భక్తి శ్రద్ధలతో ముందుకు కొనసాగించారు.

ఈ సందర్భంగా కాటేదాన్ గురుస్వాములు నర్సిరెడ్డి, వెంకటేశ్వర గురుస్వామి, రమేష్ రెడ్డి గురుస్వాములు మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి కటాక్షంతో మా మహా పాదయాత్ర ఎటువంటి అంతరాయం లేకుండా శ్రద్ధా భక్తులతో సాగుతోంది. ప్రతి అడుగులోను స్వామి ఆశీస్సులు మా వెంట ఉన్నాయి" అని తెలిపారు.

## హలో గీతన్న చలో సూర్యాపేట

**బచ్చన్నపేట కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు యాదండ్ల పరాందామా**

బచ్చన్నపేట, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభ ఈనెల 28న సూర్యపేట జిల్లాలో జరిగే రణభేరికి బచ్చన్నపేట మండల గౌడ సంఘం సభ్యులకు గోడపత్రాలు మరియు కరపత్రాలు ఈరోజు బచ్చన్న పేట మండలంలోని కేసిరెడ్డిపల్లి బసిరెడ్డిపల్లి లో ఆవిష్కరణ చేయడం జరిగింది ఇందులో కేజీకేఎస్ బచ్చన్నపేట మండలం అధ్యక్షుడు యాదండ్ల పరంధామ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి శంకరయ్య జనగామ జిల్లా కమిటీ సభ్యుడు బైరగోని





వెంకటయ్య జనగామ జిల్లా సోషల్ మీడియా పోతుల అంజయ్య మరియు సొసైటీ అధ్యక్షులు కార్యదర్శిలు మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు ఈనెల 28న జరిగే రణభీరికి ఇంటికో మనిషి ఊరుకో బండి తరలిరావాలని కోరడం జరిగింది.










# వికసిత్ భారత్ దిశగా యువతరం ముందుకు సాగాలి

**వందే మాతరం గీతం శతాబ్దన్నర వేడుకల్లో నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**భారత వికాసానికి ప్రతిజ్ఞ చేయాలి: వీరేందర్ గౌడ్**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): వందే మాతర గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచిందని, అదే స్ఫూర్తిని ఆసరాగా తీసుకొని వికసిత్ భారత్ సాధన దిశగా యువతరం ముందుకు సాగాలని బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టి. వీరేందర్ గౌడ్ అన్నారు. వందే మాతరం గీతం వెలువడి 150వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి ప్రాథమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టి. వీరేందర్ గౌడ్‌తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు.

కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గీతం 150వ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వందే మాతరం గీతం 150 సంవత్సరాల వేడుకలను ఈ ఏడాది నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు నిర్వహించాలన్నది అందరికీ తెలియజేయాలి. స్వాతంత్ర్య ఉద్యమంలో వందే మాతరం గీతాలాపన ఒక పెద్ద ముందడుగు. మనమందరం దీనిని స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి" అన్నారు.

"వందే మాతరం గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణ, శక్తి. అదే శక్తిని నేటి యువతరం అవలంబించాలి" అని అన్నారు. కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, సంతు గౌడ్, నవారు మురళీధర్ రెడ్డి, బబ్లూ, మధుసూదన్ రెడ్డి, మజార్, సి.హెచ్. ప్రభుదాస్, రామరావు, ఆదిముల శేఖర్, స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మన్నికలేని ఆటస్థలం.. మూడు కోట్ల ఖర్చుపై ప్రశ్నలు

**స్టేడియం పనుల ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ డిమాండ్**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): మణికొండ పురపాలక పరిధిలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు ప్రజల చిరకాల కోరిక అని, ఆ కోరిక నెరవేర్చడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షణీయమని మణికొండ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ప్రతిపాదనల ప్రకారం స్టేడియంలో ఫ్లడ్‌లైట్లు, ప్రాక్టీస్ నెట్లు, కూర్చొనే బెంచీలు, ఎల్ఈడీ స్క్రీన్‌లు తదితర సౌకర్యాల కోసం మే 2025లో కాంట్రాక్టర్ల నుంచి కొటేషన్‌లు కోరినట్లు అధికారాలు వెల్లడించాయని ఆయన పేర్కొన్నారు..ఇకపోతే ఇప్పటికే నిర్మించిన లైట్ స్తంభాలకు ఫ్లడ్‌లైట్లు అమర్చకపోవడం, అలాగే మన్నికలేని టీన్ లేవనెత్తుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా, కొటేషన్ ప్రకారం ఏ పనికి ఎంత ఖర్చు అవుతుందో ప్రజలకు తెలియజేయడం అధికారుల నైతిక బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నాసిరక పనులను సరిదిద్దించి, స్టేడియాన్ని నాణ్యంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.






తెలిపారు. యువత క్రీడా అభివృద్ధికి ఆటస్థలాలను అభివృద్ధి చేయడం అత్యంత అవసరమని, అందుకు ప్రభుత్వ స్థలాల వినియోగం సరికొత్త ఆలోచనగా నిలుస్తుందని ఆయన అన్నారు.

ఈ నేపథ్యంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం క్రికెట్ స్టేడియాన్ని పరిశీలించినట్లు తెలిపారు. తాజా షెడ్ పెవిలియన్, నామమాత్రపు పచ్చిక బయళ్ళతో స్టేడియంను సిద్ధం చేసి, జిల్లా ఇంచార్జి మంత్రితో ప్రారంభోత్సవం పేరుతో మూడు కోట్ల ప్రజాధనం ఖర్చు చేయడం విచారకరమని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రారంభం జరిగిన వారం తిరగక ముందే పచ్చిక బయళ్ళు పెచ్చులూడిపోవడం స్టేడియం నాణ్యతపై ప్రశ్నలు

ఈ మేరకు డిమాండ్ చేస్తున్న నాయకులు

కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, జై రామ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, దస్తగిర్, నరేష్, నగేష్, బిందు, రేఖ, దేవి ప్రియ, సముద్రాల రమేష్, శేఖర్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# టీపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ పర్యవేక్షణలో రూ.6 లక్షలతో దేవాలయ అభివృద్ధి పనులు పూర్తిచేసిన అధికారులు

**దేవాలయ పరిసరాల అభివృద్ధి కోసం రాజేందర్ చొరవ కంపౌండ్ వాల్, టాయిలెట్లు ప్రారంభం**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): టీ పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ చొరవతో శ్రీ భోలేనాథ్ హైదరాబాద్ మందిరం, న్యూ ఇంద్రానగర్, చాంద్రాయణగుట్ట డివిజన్‌లో నిర్మించిన కంపౌండ్ వాల్ మరియు శౌచాలయాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పనులు మొత్తం రూ.6 లక్షల వ్యయంతో పూర్తయ్యాయి. ఈ సందర్భంగా టీ పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ మాట్లాడుతూ, ప్రాంత అభివృద్ధి మరియు దేవాలయ పరిసరాల శుభ్రత–భద్రత కోసం ఈ పనులు చేపట్టామని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యంగా కొనసాగిస్తామని అన్నారు. స్థానిక ప్రజల సహకారమే ఇలాంటి కార్యక్రమాలకు బలం అని కూడా ఆయన పేర్కొన్నారు.

దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, భోలేనాథ్ ఆలయ అభివృద్ధి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, కంపౌండ్ వాల్ నిర్మాణంతో భద్రత మెరుగయ్యే అవకాశముందని, శౌచాలయాల ఏర్పాటు వల్ల ఆలయ పరిసరాల్లో శుభ్రత పెరుగుతుందని అన్నారు. అలాగే ఈ పనులు చేపట్టడంలో చొరవ తీసుకున్న టీ పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వి. రవి, శ్రీధర్, అశోక్, రాజు, కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రత్యేక పరిశీలన

**- పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచన**

మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య): మైలార్ దేవ్ పల్లి రైల్వే ట్రాక్ వద్ద జరుగుతున్న ఓవర్ బ్రిడ్జ్ రెడ్డి, స్థానిక అధికారులు కలిసి ఓవర్ బ్రిడ్జ్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పాతబస్తీ ప్రాంతానికి ప్రధాన మార్గమైన మైలార్ దేవ్‌పల్లి రోడ్డును తాత్కాలికంగా మూసివేయ వచ్చే వాహనాలు అరాంఘర్ వైపు మళ్లడంతో అరాంఘర్ చౌరస్తా వద్ద తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నదని పేర్కొన్నారు.

ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు, జనవరి





నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ దంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మైలార్ దేవ్‌పల్లి రోడ్డు మూసివేత కారణంగా బహదూర్‌పురా, శాస్త్రిపురం, వల్లేపల్లి, ఓవైసీ హిల్స్ ప్రాంతాల నుండి నెలలోగా ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్



**భువనగిరి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గంలో అక్షయపాత్రకు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు.

సోమవారం రోజున మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముట్టడి సందర్భంగా హైదరాబాద్ వెళ్తున్న వంట కార్మికులను పోలీసులు అడ్డుకొని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వీరికి సరైన జీతాలు గాని ఇతర సౌకర్యాలు ఏమి కల్పించకుండా ప్రభుత్వము శ్రమ దోపిడీ చేస్తున్నాదని, నేటి ప్రభుత్వం సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి కోడంగల్‌లో సోమవారం ప్రారంభిస్తున్నారని వాటిని ప్రభుత్వం విరమించుకోవాలని, రాష్ట్రంలో 54, 200 మంది వంట కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరి ఉపాధి పోయే ప్రమాదము ఉన్నది కావున ప్రభుత్వము సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటి కప్పుడు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రైవేట్ వాళ్లకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని అయన ఆరోపించారు. వెంటనే ప్రభుత్వము స్పందించి కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని మేనిఫెస్టో పెట్టిన విధంగా పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల 5వ తేదీ లోపల బిల్లులు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు శ్యామ్, నిర్మల, సంధ్య, లక్ష్మి, కృష్ణ, పారిజాత, స్వేత,పుష్ప, పూర్ణమా, రమ, వరలక్ష్మి, వరమ్మ, రూప,కౌశల్య, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు స్వయం సహాయక సంఘాలకు

# వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క కలెక్టర్లకు ఆదేశాలు



**యాదాద్రి భువనగిరి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** నేడు, రేపు రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఏక కాలంలో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కలెక్టర్లను ఆదేశించారు. మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి



డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ...

అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు SERP CEO దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు..

వడ్డీ లేని రుణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండు, మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పటికే పంపిణీ చేశామని, 25, 26వ తేదీల్లో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. కర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రత్యేక శ్రద్ధ, సమన్వయంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను అభినందించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 12811 స్వయం సహాయక సంఘాల మహిళలకు 18.03 కోట్ల రూపాయలు మార్చి, 2025 వరకు వడ్డీ లేని రుణాలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రేపు భువనగిరి, ఆలేరు, నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల ను నియోజకవర్గాల ఎమ్మెల్యేల చేతుల మీద పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజ

### అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది

### అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్న

### - రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో పడి పూజ కార్యక్రమం ఆద్యంతం ప్రతి ఒక్కరిని భక్తి పారవశ్యంలో మునిగేలా చేసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో, పలువురు నాయకులతో కల్సి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ...

“నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది. ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది. భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే కదా. 41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం. చన్నీటి స్నానం,ఒక్క పూట భోజనం,కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుంది. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి, పంటలతో,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి అభినందనలు.” అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మార్కెట్ కమిటీ చైర్మన్ డిసిసి ప్రెసిడెంట్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలోనే ఉండే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలి

**మోత్కూరు, నవంబర్ 24 (వార్తా వేదిక సూర్య)** బడి ఈడు పిల్లలను బడిలోనే ఉండే విధంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాలడుగు ప్రధానోపాధ్యా యులు బై కమలాకర్ రెడ్డి కోరారు. సోమవారం నాడు మండలంలోని పాలడుగు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులచే బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, బాల్య హక్కులను కాపాడాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బడి ఈడు పిల్లలు బడిలో ఉన్నప్పుడే బాలల హక్కులుపరిరక్షింపబడతాయని విద్యార్థుల అన్నారు. యాక్సెస్ టు జస్టిస్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సౌజన్యం తో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈ ర్యాలీని చేపట్టినట్లు స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటగిరి, విజయ, ,ప్రశాంతి అంగన్వాడీ టీచర్ విజయ,, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.









# సాధనలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు: బత్తుల గణేష్

**వలిగొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండలంలోని టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశానుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో వారి అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి, బోజన నాణ్యత ను పరిశీలించారు. ఆ కేంద్రం నందు ఆశ్రయం పొందుతున్న వారికి ఉన్న సమస్యలు లీగల్ సర్వీసెస్ టీమ్ దృష్టికి తీసుకురావాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జి లు గోపతి మీనాక్షి, కనుమతరెడ్డి జ్యోతి పాల్గొన్నారు పాల్గొన్నారు

## న్యాయం చేయాలని కలెక్టర్‌కు

# వృద్ధ దంపతుల వినతి

**భువనగిరి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ధర్మ రమణమ్మ సోమిరెడ్డి దంపతులు, తాము కని పెంచి పెద్ద చేసిన కొడుకులు తమ బాగోగులు పట్టించుకోవడం లేదని, జీవన భృతి కూడా ఇవ్వడం లేదని, న్యాయం



చేయాలని వారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. తాము కష్టపడి సంపాదించిన సుమారు 12 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా పంపిణీ చేసామని , అట్టి భూమిని తిరిగి మా పేరు మీదకు మార్చాలని వారు కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ ఇటీవల వలిగొండ మండలం అరూరు కు చెందిన సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించి, కొడుకుకు చేసిన గిఫ్ట్ డీడ్ రద్దు చేయడంతో వారు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. అలాగే మా సమస్య కూడా పరిష్కరించి ,మా భూమిని మాకు ఇప్పించాలని వారు కలెక్టర్ ను కోరారు.

# అంతర్జాతీయ బాలికల హింస వ్యతిరేక పోస్టర్ విడుదల

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సంవత్సరము జరిగే అంతర్జాతీయ మహిళల బాలికలపై జరిగే హింసకు వ్యతిరేక దినోత్సవాల జరుపుకుంటాము అందులో భాగంగా ఈ సంవత్సరము థీమ్” మహిళలపై బాలికలపై డిజిటల్ హింసను అంతం చేయడానికి ఏకం కావాలనే” నేపథ్యం సార్పు సంస్థ మరియు 16 రోజుల కార్యక్రమాన్ని 25




నవంబర్ నుండి డిసెంబర్ 10 వరకు చైతన్య కార్యక్రమాలు గ్రామాలలో చేపట్టడం జరుగుతుంది ముఖ్యంగా డిసెంబర్ 10th అనేది మానవ హక్కుల దినోత్సవం దీనికి సంబంధించి పోస్టర్లను తయారు చేయించడం అనేది జరిగింది ఈ పోస్టర్ ఆవిష్కరణను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీ దుగా ఈ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ లో భాస్కర రావు , వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ,జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి అదేవిధంగా సార్పు ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల సఖి సి ఎ వినిలా సార్ సార్పు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కవిత, సరిత స్టాఫ్ సఖి నుండి మంజుల కౌన్సిలర్ లావణ్య ఎస్సీ కమిషన్ జిల్లా మెంబరు బర్రె సుదర్శన్ బండారు రఘువర్ధన్ గారు కృష్ణ పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగరు ,బిపి పరీక్షలు

**రామన్నపేట:నవంబర్ 24(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట బస్ స్టాండ్ లో సోమవారం ఉదయం 9 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో బీపీ మరియు డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా 100 మందికి రక్త పరీక్షలు,బీపీ పరీక్షలు నిర్వహించారు. అందరికీ అందే విధంగా మరొక రోజు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ డయాబెటిక్ క్యాంపుకు లో లైన్స్ క్లబ్ రామన్నపేట అధ్యక్షులు లయన్స్ గాలయ్య బోయ, కార్యదర్శి లయన్స్ డాక్టర్ భాస్కరరావు పనకంటి, గోవర్ధన చారి, సూర్యనారాయణ, బొడ్డు వెంకటేశం, గుత్త నరసింహారెడ్డి, సురేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.






## మహేశ్వరం, కందుకూరు మండలాల్లో
# హస్తందే హవా

**గెలుపు గుర్రాల ఎంపిక సీనియర్ నాయకులదే కె.ఎల్.ఆర్**

**సర్పంచ్ అభ్యర్థుల విజయమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం,నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** సర్పంచ్ అభ్యర్థుల రిజర్వేషన్లు ప్రభుత్వం ఖరారు చేసిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు. అందువల్ల రిజర్వేషన్ల ప్రకారం సర్పంచులుగా పోటీలో నిలబడే కాంగ్రెస్ నాయకులు తమ పేర్లను పార్టీ కార్యాలయం, మండల, గ్రామ సీనియర్ లీడర్లకు అందజేయాలని కేఎల్ఆర్ కోరారు.



గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికను ఆయా గ్రామ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ లీడర్లు ఎంపిక, విజయం బాధ్యత తీసుకోవాలని లక్ష్మారెడ్డి, సూచించారు.ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళలకు, బీసీలకు రాజ్యాంగ బద్దంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని కె ఎల్ ఆర్ , గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి అభ్యర్థుల విజయం కోసం ప్రతీ కార్యకర్త, నాయకుడు పని చేయాలని సూచించారు. గ్రామ, వార్డుల రిజర్వేషన్లు పూర్తి అయినందున్న స్థానిక నాయకత్వం గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలని మరోసారి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు.

## ఎన్నికల షెడ్యూల్‌కు ముందే చేనేత రుణమాఫీ అమలు చేయాలి


**మోత్కూరు, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** స్థానిక ఎన్నికల షెడ్యూల్ కు ముందే చేనేత కార్మికుల రుణమాఫీ అమలు చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..సోమవారం నాడు మోత్కూరులో మండల చేనేత కార్మికులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ. చేనేత




కార్మికులు పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వం చేనేత రుణమాఫికి 33 కోట్లు విడుదల విడుదల చేస్తున్నట్లు ప్రకటన జారీ చేసిందని , దానిని వెంటనే అమలు చేయాలని వెంకట నర్సు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ఈ రుణమాఫీ సకాలంలో విడుదల కాకపోవటంతో దాదాపు 20 నెలలు నుంచి బ్యాంకులో ఉన్న అప్పులు చెల్లించాలని అధికారులు చేనేత కార్మికులను వేదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రెండు, మూడు రోజులలో స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నదని, ఈ షెడ్యూల్ విడుదల కాకముందే చేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. . ఈ సమావేశంలో మండల చేనేత కార్మిక సంఘం నాయకులు జెల్ల నాందేవ్, జెల్ల సత్యనారాయణ, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది సోమరాజు తదితరులు పాల్గొన్నారు..

## మహా పడిపూజలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు (ఎం), నవంబర్ 24 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య వారి నివాసంలో నిర్వహించిన మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు.. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు



బత్తిని ఉప్పలయ్య,నాయకులు తండ శ్రీశైలం,బాషాబోయిన పాపయ్య,ఎద్దు వెంకన్న, కోరే మల్లేష్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్,ఎన్ఎస్యూఐ మండల నాయకులు గడ్డం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# అయ్యప్ప స్వాములకు బిక్ష

**మోటకొండూర్, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది



చంద్రకళ వెంకట్ రాంరెడ్డి నాగారంలోని స్వగృహంలో ఈరోజు అయ్యప్ప స్వాములకు బిక్షపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, ఫౌండేషన్ డైరెక్టర్స్ కంది శ్వేతా రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కంది తారా రెడ్డి, ఏనుగు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు






# సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం

**కోరుట్ల, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అభియాన్ జిల్లా కో కన్వీనర్ సుధవేణి మహేష్ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కోరుట్ల లోని స్థానిక సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్లో సోమవారం రోజున సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఛేన్నమనేని వికాస్ రావుజగిత్యాల్ బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ శ్రీ బంకిం చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం మన దేశ స్వాతంత్ర పోరాటంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రణ నినాదం లో నిలిచిందని ఈ గేయం యావద్దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందని ఈ గేయం బ్రిటిష్లను మన దేశం నుండి పారదోలేందుకు మన స్వాతంత్ర సమరయోధులకు ఎంతో ధైర్యాన్ని నింపిందని అందుకే ఈ 150 సంవత్సరాల సందర్భంగా ఈ గేయాన్ని ప్రతి పల్లె పల్లెకు ప్రతి పౌరునికి ప్రతి విద్యార్థి విద్యార్థులకు చేరే విధంగా ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తి నింపె విధంగా కార్యక్రమాన్ని చేపట్టాలని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని అందుకే ప్రతి ఒక్కరు కూడా మన దేశం కొరకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అభియాన్ కన్వీనర్ సుధవేణి మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్ల పెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ & పెండం గణేష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్ సాడిగే మహేష్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, తిరుమల వాసు,గందె నవీన్,గిన్నెల శ్రీకాంత్, తోట రాజేశం, గుద్దేటి రాజేందర్, రాధారపు సత్యనారాయణ,ఓం ప్రకాష్, కచ మల్లేష్, మ్యాకల గణేష్, కంఠం శ్రీనివాస్, రాగం శెట్టి సాయి కృష్ణ కథలాపూర్ మండల సీనియర్ నాయకులు బిజెపి నాయకులు బూత్ ప్రెసిడెంట్ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.





# కోరుట్లలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**కోరుట్ల, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర ఎస్సీ ఎస్టి వయోవృద్ధుల వికలాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్ లో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా వివిధ శాఖల అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలన్నారు మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు రైస్ మిల్లులు సోలార్ ప్లాంట్లు క్యాంటీన్లు పెట్రోల్ బంకుల ఏర్పాటు బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందన్నారు ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు అదేవిధంగా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోని ప్రతి మహిళా ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమంను అర్హులైన మహిళలందరికి చీరలు అందే విధంగా చూడాలని అలాగే సోమవారం చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలనీ పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను ఫోటో ను మొబైల్ ఆప్ లో పొందుపర్చాలని తెలిపారు తదనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి డిఆర్డీవో రఘువరన్ ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపిడివో రామకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు మండల గ్రామ సమాఖ్య మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధురాలి దీనస్థితికి.. చలించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** అందరూ ఉండి అనాధల మారిన ఓ వృద్ధురాలి దీనస్థితినీ చూసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చలించిపోయారు. వృద్ధురాలికి ఆశ్రయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తిరుగు ప్రయాణంలో పక్కనే నిర్మాణంలో ఉన్న భవనం వద్ద ఆరు బయట మెట్లపై బట్టల సామగ్రి తో ఉన్న వృద్ధురాలిని ఆయన గమనించారు.



అందరూ ఉండి అనాధల మారిన ఓ వృద్ధురాలి దీనస్థితినీ చూసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చలించి పోయారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తిరుగు ప్రయాణంలో పక్కనే నిర్మాణంలో ఉన్న భవనం వద్ద ఆరు బయట మెట్లపై బట్టల సామగ్రితో ఉన్న వృద్ధురాలిని ఆయన గమనించారు. వృద్ధురాలి గురించి వివరాలు అడిగారు.. తనది కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామం అని తెలిపింది..భర్త కాలం చేశారని , పిల్లలు అందరూ ఉన్నత స్థితిలోనే ఉన్నారని, వృద్ధాప్యంలో అనాథగా వదిలేశారని వాపోయింది..తనకు గ్రామంలో ఎవరు ఇల్లు కిరాయికి ఇవ్వడం లేదని అందుకే కోరుట్లకు వచ్చి ఇక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపింది..ఎవరైనా బుక్కెడంతా కూడు పెడితే కడుపు నింపుకుంటున్నానని, దొరకన్నాడు పస్తులు ఉండాల్సి వస్తుందనిరోధించింది..వృద్ధురాలి పరిస్థితిని వెంటనే కోరుట్ల ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఆమెకు న్యాయం చేయాలని, అవసరమైతే షెల్టర్ హౌమ్ కు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.





# మహేశ్వరంలో మహిళ శక్తి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన డిఆర్‌డిఓ శ్రీలత

**మహిళా అభివృద్ధి కాంగ్రెస్ అభివృద్ధి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి**

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ , వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**

**మహేశ్వరం, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** మహేశ్వరంమండలంలో ఉన్న మొత్తం సంఘాలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి,



మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న, ఫాక్స్ చైర్మన్ పాండు యాదవ్ తాసిల్దార్ చిన్న అప్పుల నాయుడు, ఎంపీడీవో శైలజ రెడ్డి . డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ యాదయ్య, రేణుక, సతీష్, సీసీలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.**

**సుద్దాలలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ**

**గుండాల, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** గుండాల మండల సుద్దాల గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాం కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బడక వెంకన్న మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని అన్నారు . మా అక్క, చెల్లెళ్లకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బడక వెంకన్న,ఉపాధ్యక్షుడు నాయుని కృష్ణ రెడ్డి,మాజీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్,యూత్



నాయకులు గూడ రవి గౌడ్,జంపాల సోమన్న,బాలు గౌడ్,అశ్వని కుమార్,మాహిళా సంఘాలు కాంగ్రెస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న జీవో 46ను రద్దు చేయాలి

**42% రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలు జరపాలి**

**సామాజికవేత్త, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

**దేవరకొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 300 మంది సభ్యులతో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. హైదరాబాద్ రోడ్లో ఉన్నటువంటి సబ్ స్టేషన్ నుండి ర్యాలీగా బయలుదేరి సాగర్ హైవే రోడ్డు లో ఉన్నటువంటి సెంట్రల్ బ్యాంక్ మీదుగా చౌరస్తాలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఆర్డినెన్స్, జీవో చట్టసభల్లో బిల్లు ఆమోదం చేసి కేంద్రంపై ఒత్తిడి తేకుండా అభివృద్ధి నిధుల పేరుతో జీవో నెంబర్ 46ను తీసుకువచ్చి రిజర్వేషన్లు 50% కు మించకూడదు అని తెలుపుతూ ఎన్నికలు జరిపేటటువంటి ఆలోచన చేస్తున్నారు.

ఇచ్చిన మాటకు కట్టిబడి ఉండి 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధంగా ఇచ్చేంతవరకు ఎన్నికలు జరపకూడదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 9త్ షెడ్యూల్లో చేర్చిన తర్వాతే ఎన్నికలు జరిపి బీసీలకు శాశ్వతమైనటువంటి పరిష్కారం చూపి న్యాయం చేసినట్లయితే ప్రభుత్వము చరిత్రలో నిలిచిపోయేట్లు ఉందని తెలిపారు లేనియెడల బీసీలను మరోసారి మోసం,అన్యాయం చేసినట్లుగా అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, రెడ్డి కోటేశ్వరరావు , బీమగోని శివ గౌడ్ కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ బొడిగ శంకర్ గౌడ్ పోల్కంపల్లి మాజీ సర్పంచ్ గిరి వెంకటయ్య గౌడ్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భరత్ కుమార్ కైసర్ ఖాన్ డాక్టర్ రాములు చారి మల్లేష్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రమావత్ కోంటి మృతి చాలా బాధాకరం

**- కేతావత్ భిల్యా నాయక్**

**దేవరకొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ నల్గొండ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ నానమ్మ గారైన రమావత్ కోంటి మృతి చెందడంతో కోంటి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్, రాజు నాయక్, పులిరాజు గౌడ్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్,సక్రూ,గోపి తదితరులు పాల్గొన్నారు

## పోలేపల్లి గ్రామంలో ఘనంగా 'ఇందిరమ్మ మహిళా శక్తి' చీరల పంపిణీ

**దేవరకొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం పరిధిలో భాగంగా పోలేపల్లి గ్రామంలో అర్హత కలిగిన ప్రతి మహిళకు చీరల పంపిణీ కార్యక్రమం ఈ రోజు గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహించ



బడింది. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళల సమక్షంలో ఎంతో ఉత్సాహంతో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ ఎల్లయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు, ఎన్ ఎస్ యుఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిళ్ళ నరసింహ, నాగిళ్ల శ్రీను, నాగిళ్ల పరంకుశం, పానుగంటి శంకరయ్య గ్రామ పంచాయతీ సిబ్బందిఅందజేశారు తదితరులు పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు

## మహిళా సాధికారతే ధ్యేయంగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం

**దేవరకొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** ప్రజా ప్రభుత్వంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశానుసారం సోమవారం రోజు గుడిపల్లి మండలం భీమనపల్లి & రాయినిపాలెం గ్రామంలో ఇందిరమ్మ మహిళ



శక్తి చీరల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమములో లిమండల పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎలుగూరి జానకిరామ్ రెడ్డి. గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్ సీసీ లింగయ్య గారు.మహిళ అధ్యక్షురాలు పగిడిమర్రి అలివేలు. ఉపాధ్యక్షురాలు పిల్లి సునీత. జిల్లబోయిన వెంకటేశ్వర్లు, మారుపక గోపాల్, సంకబుడ్డి శ్రీను.పిల్లి యాదయ్య.కొప్పెర శ్రీరాములు.తేలపోలు యాదయ్య.కొప్పెర సైదులు. కొప్పెర రవి. కొప్పెర మధు.మారుపక సైదులు.మారుపక గోవర్ధన్.కోక శంకర్. కమ్మంపాటి యాదయ్య.యువకులు వేముల యాదగిరి.చంద్రవంక మహేష్. పగిడిమర్రి. కిరణ్.మారుపాక శ్రీను.పగిడిమర్రి సిద్దు.శ్రీకాంత్.మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రమావత్ కోంటి మృతి బాధాకరం

**నాయనమ్మ కోమటి పాడే మోసిన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన రమావత్ కోమటి మృతి బాధాకరం



అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం రత్య తండాలో కోమటి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కోమటి అంతక్రియలలో పాల్గొని పాడే మోశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన దేవుని ప్రార్థించారు.




# మహిళల చైతన్యం కోసమే సప్త శక్తి సంఘం

**గట్టుప్పల, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో మాతృభారతి, పాఠశాల సమితి, ప్రభంద కారిణి,ఆచార్యుల బృందం,ఆధ్వర్యంలో సప్తశక్తి సంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా నన్నూరి లత రాష్ట్ర సేవికా సమితి నల్గొండ జిల్లా కార్య వాహిక డాక్టర్ సిందూర (MBBS) ఎంఈఓ జోగుల అమృతా దేవి పాల్గొన్నారు నామని లలిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సప్తశక్తి అంటే స్త్రీ, స్త్రీ అంటే ఒక శక్తి, ఒక్క స్త్రీ లోనే కీర్తి,శ్రీ, వాక్కు, స్మృతి, మేధ,ధృతి,క్షమఅనే ఏడు శక్తులు ఉంటాయని మహిళలను చైతన్య పరిచే విధంగా సమృద్ధ భారత్ కొరకు సప్త శక్తులను జాగృతం చేయ డానికి వారు ప్రేరణదాయకమైన అని తెలిపారు. ఒక ఉమ్మడి కుటుంబంలో స్త్రీ యొక్క ముఖ్య పాత్ర పర్యావరణ పరిరక్షణలో శ్రీ యొక్క బాధ్యత ఏ విధంగా మెరుగుపరుచుకోవాలో తెలిపారు. తల్లి ఒడి అంటే ఒక బడి, ఒక గుడి అని తల్లి యొక్క బాధ్యత కుటుం బంపై తన బిడ్డలపై ఎల్లవేళలా ప్రేమని కనబరుస్తూ. ఓర్పు సహ నంతో అన్ని బరువు బాధ్యతలు మోస్తూ... ప్రపంచానికి నలువైపులా ఖ్యాతి కనబరుస్తున్నారు.. ఆడవారు చదువు అవనికే వెలుగు అనే విధంగా సమాజంలో వారు ముందడుగు వేయాలని ప్రేరణ చేశారు.

# నల్లగొండలో సుందరం హెూమ్ ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభోత్సవం..

**నల్లగొండ, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):**
అందరికీ ఇల్లు, ఇంటి ఋణం లక్ష్యంగా సుందరం హెూమ్ ఫైనాన్స్ అనుగ్రహ అనే హెూమ్ లోన్ పథకం ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుందరం ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజినల్ హెడ్ బి. మల్లేశ్వరరావు కోరారు.సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, వారి అనుబంధ సంస్థ సుందరం హెూమ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలో నూతన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరం హెూమ్ ఫైనాన్స్ కార్యాలయాలను తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ తో పాటు సిరిసిల్ల, ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గయ్యపేట లో ఒకే రోజు ప్రారంభించటం జరిగిందని తెలిపారు.




ముఖ్యంగా, తక్కువ ఆదాయం, ఏ విధమైన ఆదాయ డాక్యుమెంట్ లేని చిన్న వ్యాపార సంస్థలు, చిన్న వ్యాపార సంస్థలు లో పని చేసి జీతం నగదు రూపంలో పొందే వారికి,పూజారులు, నర్సులు, బాడుగ, అద్దె పొందే వారు, డ్రైవర్ లు, ఏ విధమైన ఇన్కమ్ టాక్స్ లేని చిన్న వ్యాపార సంస్థలు నడిపే వారు గరిష్ఠంగా 40 లక్షల వరకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు.భారతదేశం అంతటా 150 బ్రాంచులతో 1.5 లక్షల మందికి పైగా ఖాతాదారులకు సుందరం హెూమ్ ఫైనాన్స్ గృహ రుణాలు అందరికీ అందుబాటులో అందించడానికి కట్టుబడి ఉందన్నా రు. ఒక లక్ష రూపాయల నుండి 10 కోట్ల రూపాయల వరకు ఉద్యోగులు, వ్యాపారస్తులకు వివిధ ఋణ పథకాల ద్వారా హెూమ్ లోన్, ఫ్లాట్ లోన్స్, కమర్షియల్ పర్చేస్ మార్టేజ్ రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నల్లగొండలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినందుకు సీనియర్ మేనేజర్లకు సిబ్బందికి ధన్యవాదాలు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలోసుందరం ఫైనాన్స్ సీనియర్ మేనేజర్లు, బిల్డర్స్, ఆన్డ్రోమెడా, స్టార్ పవర్, అర్బన్ మనీ కార్పొరేట్ చానల్ పార్టనర్లు ఇతర బిజినెస్ పార్టనర్లు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,నవంబర్ 24(వార్త వేదిక సూర్య)**
స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజా వాణి కార్యక్రమంలో (70) మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజా వాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు ఉండదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా,జిల్లా అధికారులకు (39) రెవెన్యూ శాఖకి( 31 )వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్మికుల బీమా పెంపుపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. జిల్లా కార్మిక శాఖ అధికారి ,తదితరులు ఉన్నారు.

## వడ్డెర సంఘం నిర్మాణానికి నిధులు మంజూరు

**గట్టుప్పల, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):**
గట్టుప్పల మండల కేంద్రంలో వడ్డెర సంఘం హాల్ నిర్మాణనికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఐదు లక్షలు నిధులు మంజూరు చేశారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు సంఘం నిర్మాణ పనులు ప్రారంభించారు. వడ్డెర సంఘం నిర్మాణనికి నిధులు మంజూరు



చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాధం, పట్టణ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య, పట్టణ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ భీమగాని మల్లేశం, దోర్నాల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోదుగు బాలిరెడ్డి, చెరుపల్లి సత్తయ్య, పగిల్లా శంకర్, మహమ్మద్ అబ్బాస్,లడే యాదయ్య, వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు






## యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బీర్లని కలిసిన చౌటుప్పల్ కాంగ్రెస్ నాయకులు

**చౌటుప్పల్, నవంబర్ 24 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ నవంబర్ 24 వార్తా వేదిక సూర్య నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆత్మీయ సోదరుడు ఆలేరు శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాష్యం సంజయ్ బాబు ఎలమొని శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు

## చౌటుప్పల్ ఇండోర్ స్టేడియంకి ఫెన్సింగ్‌తో రూపు తీసుకొస్తున్న కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 24 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోనిప్రభుత్వ స్థలాలైన 173 & 174 సర్వే నెంబర్లలో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియానికి ప్రహరీ వెంబడి కంచ నిర్మాణం చేయవలసిందిగా ఇంజనీరింగ్ సిబ్బందినీ సోమవారం కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి ఆదేశించారు. ఇండోర్ స్టేడియంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, క్రీడా ప్రాంగణంలో కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు ఆనందంగా ఆడుకోవడానికి, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఉండడానికై, ఇండోర్ స్టేడియం పరిరక్షణకై కమిషనర్ కంచ నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో RO శ్రీధర్ రెడ్డి, కస్తూరిబా ప్రిన్సిపల్, బస్తీ దవాఖాన డాక్టర్ గారు, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్లు సంతోష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లైసెన్స్ కల్గిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలి

**మోత్కూరు, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):**
యాసంగి వరి పంటలకు విత్తనాల కొరకై లైసెన్సు ఉన్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ.ఓ)వడ్డేమాన్ కీర్తి అన్నారు. సోమవారం నాడు



మండలంలోని సదర్శాపూర్ గ్రామంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ కుమార్‌తో కలిసి రైతుల వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఏ.వో కీర్తి మాట్లాడుతూ విత్తనాలు, అడుగు మందులు, పురుగుల మందులు ఇతర వ్యవసాయం సంబంధించి ఏ వస్తువులైన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే తీసుకోవాలన్నారు. బయటనుంచి వచ్చిన అపరిచితుల వ్యక్తులు అమ్మిన విత్తనాలు, గుళికలు పురుగుల మందులు తీసుకోవద్దని సూచించారు. విక్రం మొలకస్తుని ఎడల రసీదు లేనివారికి ప్రభుత్వం ఏ రకంగా కూడా ఆదుకునే అవకాశం లేదన్నారు. విత్తన రసీదును బట్టి యూరియా సరఫరా చేసే సన్నాహాలు ఉంటాయని పేర్కొన్నారు. డీలర్ల వద్ద రైతు కొనుగోలు చేసే ప్రతి వస్తువుల ధర రసీదులను రైతులు రైతులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వర్రే శ్రీనివాస్, దొండ నర్సయ్య, చింత శ్రీను, ఆకుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం యువత కోసం

**యువతకు,విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం ప్రత్యేక మోటివేషనల్ కార్యక్రమం**

**మహేశ్వరం, నవంబర్24 (వార్తా వేదిక సూర్య):** యువత భవిష్యత్తును మెరుగుపరచాలన్న లక్ష్యంతో, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్,ఉన్నత పోలీస్ అధికారులతో కలిసి ఒక భారీ అవగాహన కార్యక్రమం తుమ్మలూరులో నిర్వహించడం జరిగింది.విద్యార్థులకి తల్లిదండ్రుల యొక్క గొప్పతనం తెలిసేలా ఆయా విషయాలపై మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్, అవగాహన కల్పించటం జరిగింది. అలాగే యువత క్రమశిక్షణగ మెలగాలని ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని రాభోయే రోజులలో మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించాల న్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు కటికల. యాదగిరి మాట్లాడుతూ




తుమ్మలూరు గ్రామంలోని విద్యార్థులు, యువతను మంచి మార్గంలో నడిపించి, సత్ప్రవర్తనతో పెంపోందిస్తమని గ్రామంలోని ప్రతి విద్యార్థికి, యువతకి విద్య, ఉద్యోగంలో ప్రోత్సాహం అందిస్తమన్నారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రంగ్స్,మాదక ద్రావ్యాలకి ఆకర్షితులవుతు విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు. ఈ విషయాలపైన పోలీసులు కఠినంగా వ్యవహారించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లితండ్రులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.





# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ

**చౌటుప్పల్, నవంబర్ 24 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలదరులకు సోమవారం కార్యక్రమము అన్న సంతర్పణ కార్యక్రమము చెరుకు అశోక్ గౌడ్ – సంతోష. దంపతులు కుమారులు. చైతన్య గౌడ్. రామ్ చరణ్ గౌడ్. మరియు.వరద హనుమాన్ – దీపిక. కూతురు. సాయి చంద్రిక. కుమారుడు. శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్న సంతార్పణ చేయడం పూర్వ జన్మ సుకృతం అని వారి అదృష్టంగా భావించామన్నారు. అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్ సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, మారగోని గణేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము ,దాసరి మురళిస్వామి, చెవగొని గణేష్, మార్గం శేఖర్, బందారాపు శివగౌడ్, ఉష్కాగుల శ్రీశైలం,అందొజు సన్నిధ్ చారి, బోడిగే భానుగౌడ్, చెరుకు చైతన్య, చందుగౌడ్, తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్ శివ ప్రసాద్ గౌడ్ కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**టిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగ రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ**

**చౌటుప్పల్, నవంబర్ 24 (వార్తా వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను క్రోడీకరించి రూపొందించిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం కూడా పరిగణలోకి తీసుకోకుండా కేవలం యాజమాన్యం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ కోడ్ లను రూపొందించిందని, ఈ ప్రభుత్వం కార్పోరేట్ల పక్షపాతం మరోసారి స్పష్టమవుతుందని కార్మికుల హక్కులకు రక్షణకు తూట్లు పరుస్తూ ఈ చట్టం రూపొందించాలని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక చట్టం అని అన్నారు. ఎన్నో త్యాగాలు ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాల ఫలితంగా ఎనిమిది గంటల పని దినాలు సాధించుకుంటే నేడు కేంద్ర ప్రభుత్వం దాన్ని 12 గంటలకు పొడిగించడం హస్యాస్పదమని, కార్మికులపై పని భారాన్ని మోపి పెట్టుబడిదారుల కొమ్ముకాసే విధంగా యాజమాన్యానికి మేలు చేసే విధంగా ఈ కోడ్ రూపకల్పన జరిగిందని అన్నారు.
యూనియన్ ఏర్పాటు 100 కార్మికులకు పైబడి 300కు కార్మికులు ఉండేలా నూతన కార్మిక కోడ్ రూపొందించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.



కార్మికుల హక్కుల్ని స్వేచ్ఛని భద్రతని బ్రతుకులను హరిస్తూ కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరుస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించి ఆ ప్రజాస్వామ్యుతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని పార్లమెంటులో ఎలాంటి చర్చ లేకుండానే రాష్ట్ర ప్రభుత్వాలతో కార్మిక సంఘాలతో ఎలాంటి సమీక్షలు చేయకుండానే నిరంకుశంగా అమలు చేయాలని చూస్తుందని కార్మికుల యొక్క ముక్తకంఠంతో ఈ నాలుగు కోడ్ లను వ్యతిరేకించాలని దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు కూడా ఈ కోడ్ లకు వ్యతిరేకంగా స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నావని ఆయన తెలిపారు.




# చౌటుప్పల్‌లోని నాగులకుంటను అభివృద్ధి చేసిన అపర భగీరథుడు భూపాల్ రెడ్డి

**కొవ్వొత్తులతో నివాళులర్పించిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ**

**చౌటుప్పల్, నవంబర్ 24 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లి రోడ్డులో గల నాగులకుంటను అభివృద్ధి చేసిన అపర భగీరథుడని బండారు నరసింహ అన్నారు. చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపాలిటీ 16వ వార్డు శాఖ ఆధ్వర్యంలో నాగులకుంట వద్ద ఉన్న స్థూపం వద్ద భూపాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గోశిక కరుణాకర్, విచ్చేసి మాట్లాడుతూ అమరజీవి కందాల రంగారెడ్డి మరణాంతరం చౌటుప్పల్‌లో సిపిఎం పార్టీ అభివృద్ధికై ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగం చేస్తున్న భూపాల్ రెడ్డి గారు పార్టీ కార్యక్రమాల రిత్యా ఉద్యోగానికి వదులుకొని ప్రజాసేవ కోసం సర్పంచ్ గా, ఎంపీటీసీగా ,పనిచేసి చౌటుప్పల్ గ్రామపంచాయతీని జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ గా అవార్డు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ఆయన సర్పంచ్గా ఉన్న సమయంలో తంగడిపల్లి రోడ్డులో గల చిన్న కుంటను ఊరికి నీటి కరువు రావడంతో అవసరాల రీత్యా నీటి ఎద్దడిని తీర్చడం జరిగింది. 16వ వార్డు కాలనీవాసులు భూపాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు బత్తుల దాసు, బొడ్డు రాజు గోపగోని లక్ష్మణ్, పుష్కాగుల శ్రీనివాస్, ఉష్కాగుల రమేష్, ఎండి ఖయ్యూం ,బత్తుల శంకర్, కల్వకుంట్ల శివ, తూర్పునూరు మల్లేశం, భావనలపల్లి స్వామి, ప్రసాద్, బాబు, జానీ ,యాదయ్య, బత్తుల రమేష్, మల్లేష్, కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి డిమాండ్.**

**మోత్కూరు,నవంబర్24 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పడక బండ చౌరస్తా నుండి రాజన్న గూడెం వరకు ఉన్న అసంపూర్తి రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కే.ఆర్(సిపిఐ) భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల ఉన్న ఈ రోడ్డు మరమత్తులకై రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రిందట 5.80 (ఐదు కోట్ల 80 లక్షల రూపాయలు ) నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ , అధికారుల అలసత్యం వల్ల




తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు పుష్కలంగా ఉన్న రోడ్డు పనులు సగం మాత్రమే చేసి అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంతల మాయంగా మారిన ఈ రోడ్డు పనులు తక్షణమే చేపట్టాలని, లేనియెడల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని దామోదర్ రెడ్డి హెచ్చరించారు.
ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ , సహాయ పులకరపు మల్లేశం, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య,గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు గొలుసుల యాదగిరి, మండల సీనియర్ నాయకులు తాడూరి లక్ష్మీ నర్సయ్యతదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో చెస్ అభివృద్ధికి మరో పెద్ద అడుగు!

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**కోరుట్ల, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):**
చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ ద్వారా కోరుట్ల లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత చెస్ బోర్డుల




పంపిణీ ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతు.. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు సెల్‌ఫోన్‌కు అలవాటు కాకుండా, చెస్ ఆట ద్వారా మానసిక అభివృద్ధి, ఏకాగ్రత పెంపొందాలని పేర్కొన్నారు. చెస్ నెట్వర్క్ ఫౌండేషన్ సహకారంతో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి 15 మంది విద్యార్థులకు ఒక చెస్ బోర్డు అందేలా కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం రోజు 250 చెస్ బోర్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు.
చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్ కోదాటి కి రవి మయిరెడ్డి కి చెస్ నెట్వర్క్ సభ్యులందరికీఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి మద్దతు ఇచ్చినందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు..ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, గ్రామాల్లో ఉన్న యువతీ–యువకులు చెస్ ద్వారా మానసిక దృఢత్వం, విశ్లేషణాత్మక ఆలోచనశక్తి పెంపొందించుకునేందుకు చెస్ బోర్డులు మరింతగా అందేలా కృషి చేస్తానని తెలిపారు..కోరుట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**- కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 24(వార్త వేదిక సూర్య):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కర రావుతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను సంబంధిత అధికారులు పెండింగ్



లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాల న్నారు. అందులో రెవిన్యూ శాఖ 41, గ్రామీణాభివృద్ధి శాఖ 4, జిల్లా సంక్షేమ శాఖ 2, మున్సిపాలిటీ 2,ఆర్ అండ్ బి, ఎక్సైజ్, ఇరిగేషన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ, సివిల్ సప్లై, ఆర్టీసీ, ఎంప్లాయిమెంట్ టీం, విద్య శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, హౌసింగ్ పీడీ విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్లుగా రాజాసాబ్

### పాట విడుదల సందర్భంగా దర్శకుడు మారుతి

### ఎన్టీఆర్ అభమానులకు క్షమాపణలు

ప్రభాస్ అభిమానులు తనపై పెట్టుకున్న నమ్మకానికి మించి 'ది రాజాసాబ్' ఉంటుందని దర్శకుడు మారుతి అన్నారు. ప్రభాస్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ది రాజాసాబ్'. తాజాగా ఈ సినిమా నుంచి 'రెబల్ సాబ్' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. ఈ చిత్రం విడుదలైన రోజు థియేటర్లు కేరింతలతో మార్మోగిపోవడం ఖాయమన్నారు. అందుకు తనదే హామీ అని చెప్పారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా కనిపించనున్న ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. ప్రభాస్ కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఒక్కో అప్‌డేట్ ఇస్తోంది. ఈ సినిమా నుంచి మొదటి పాట 'రెబల్ సాబ్'ను విడుదల చేసింది. తమన్ స్వరాలు సమకూర్చిన పాట ప్రస్తుతం ట్రెండ్ అవుతోంది. ఇకపోతే మారుతి వివాదంలో చిక్కారు. మైక్ ముందు ఉంది కదా అని ఏదో ఒకటి అనేస్తున్నారు.. ట్రోల్స్ కు గురవుతున్నారు.. మళ్లీ తిరిగి క్షమాపణలు కోరుతున్నారు. తాజాగా డైరెక్టర్ మారుతీ.. ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పాడు.రిలీజ్ డేట దగ్గరపడుతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మారుతీ.. రాజా సాబ్ నుంచి రెబల్ సాబ్ అంటూ సాగే సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో మారుతీ.. ఎన్టీఆర్ ని అవమానించడంటూ ఫ్యాన్స్ రచ్చ చేయడం మొదలుపెట్టారు. ఈ ఈవెంట్ లో మారుతీ మాట్లాడుతూ.. 'కాలర్ ఎగరేసుకుంటారు.. అట్లా చెప్పను. ఎందుకంటే అవ్వన్నీ ఆ కట్ అవుట్ ముందు చాలా చిన్నవి అయిపోతాయి. నేను ప్రస్తుతం రెబెల్ యూనివర్సిటీలో చదువుకుంటున్నా. ప్రభాస్ ఫోటో జేబులో ఉంటే చాలు ఎలాంటి డైరెక్టర్ అయిన టాప్ డైరెక్టర్ అయిపోతాడు' అంటూ చెప్పుకొచ్చాడు. వార్ 2 ఈవెంట్ లో ఎన్టీఆర్ ఇలానే కాలర్ ఎగరవేసి తమ సినిమా హిట్ అవుతుందని చెప్పాడు. ఇప్పుడుమారుతీ ఎన్టీఆర్ నే అన్నాడని, తమ హీరోని పొగడడంలో తప్పు లేదు కానీ, వేరే హీరోతో కంపేర్ చేయడం .. ఆ హీరోని అవమానించడమే అని చెప్పుకొస్తున్నారు. ఇక ఈ విషయం పెద్దది కాకుండా మారుతీ ఆదిలోనే తుంచేశాడు. ఫ్యాన్స్ కి సారీ చెప్పి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టాడు. '

# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి




### కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స - ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం

### సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

### స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబై లోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.






### ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం

సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లీ శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

# రొమాంటిక్‌తో పాటు....యాక్షన్ హీరో

### ఎన్నో హిట్ చిత్రాలు ధర్మేంద్ర సొంతం

బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర యాక్షన్ హీరోగానే కాదు.. ఆయన రొమాంటిక్ అపీల్‌తోనూ ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. ఆరు దశాబ్దాల ఫిల్మ్ కెరీర్‌లో ఎన్నో హిట్స్ సాంగ్స్‌లో నటించారు ధర్మేంద్ర. అతని సుదీర్ఘ కెరీర్‌లో సుమధురమైన గీతాలు ఎన్నో ఉన్నాయి. ధర్మేంద్ర నటించిన ఆల్ టైం హిట్ సాంగ్స్ కేటగిరీలో లోఫర్ చిత్రంలోని పాట నిలుస్తుంది. ఓ ఆజ్ మౌసమ్ బడా బేహిమాన్ హై అంటూ సాగే పాటలో ధర్మేంద్ర తన యాక్టింగ్ స్కిల్స్‌తో థ్రిల్ పుట్టిస్తాడు. లవర్ బాయ్ రోల్‌ను చాలా డిఫరెంట్‌గా పర్ఫార్మ్ చేశాడు. పాటలో ఉన్న సాహిత్యాన్ని తన హావభావాలతో ధర్మేంద్ర పలికించిన తీరు ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. 1973లో లోఫర్ చిత్రం రిలీజైంది. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ఆ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందించారు. ఆ పాటను ఆనంద్ భక్షీ రాశారు. ఆ వండర్‌ఫుల్ సాంగ్‌ను పాడింది మహమ్మద్ రఫీ. తన స్వరంతో రఫీ ఆ సాహిత్యంలోని అద్భుతాన్ని చూపించారు. ఇక ధర్మేంద్ర మాత్రం తన నటనతో అందమైన పదాలు పలకలేని భావాన్ని వ్యక్త పరిచారు. చాలా డెప్త్‌గా ఉండే ఆ పాటను.. తన కంటి కదలికలతో ..చాలా స్మూత్‌గా నటిస్తూ ధర్మేంద్ర అప్పటి ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించాడు. ఆ క్యారెక్టర్‌లో ఉన్న గాఢత్వాన్ని చాలా నేచురల్‌గా నటిస్తూ ఆ పాటలో ప్రజెంట్ చేశారు. సైలెంట్‌గా వేదనకు గురవుతున్న ఆ భావాన్ని ధర్మేంద్ర తన నటనతో వ్యక్తం చేసిన తీరు అనిర్వచనీయం. ఆనెవాలా కోహీ తూఫాన్ హై అంటూ ఆయన తన యాక్టింగ్‌తో ఆ పాటకు వన్నెతెచ్చారు. 1977లో రిలీజైన డ్రీమ్‌గర్ల్ చిత్రంలోని కిసీ షాయర్ కి గజల్ డ్రీమ్‌గర్ల్ అంటూ సాగే పాట ధర్మేంద్ర కెరీర్‌లో మరో హైలెట్. ఈ ఫిల్మ్‌లో డ్రీమ్‌గర్ల్ పాత్రను హేమామాలిని పోషించింది. అయితే ధర్మేంద్ర, హేమా మాలినీ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఈ ఫిల్మ్‌లో చూడవచ్చు. పల్ పల్ దిల్ కీ పాస్(బ్లాక్ మెయిల్, 1973), హమ్ బెవఫా హర్‌గిజ్ నా తే(షాలిమార్, 1978), ఆప్‌కీ నజరోన్ నే సంజా(అన్‌పడ్, 1962), అబ్ కీ సాజన్ సావన్ మే(చుప్కే చుప్కే(1975), యే దిల్ తుమ్ బిన్ లత్తా నహీ(ఇజ్జత్, 1968), సాతియా నహీ జానా కీ జీ నా లగే(ఆయా సావన్ జూమ్ కే, 1969), యే దోస్తీ హమ్ నహీ తోడేంగే(షోలే, 1975), ఓ మేరీ మెహబూబా(ధరమ్ వీర్, 1977), మై జాత్ యమ్లా పగ్లా దీవానా(ప్రతిజ్ఞ, 1975), అరే రఫా రఫా దేకో(కహానీ కస్మత్ కీ, 1973), జిల్‌మిల్ సితారో కా ఆంగన్ హోగా(జీవన్ మృత్యు, 1970), కల్ హి హసీన్ ములాకత్ కే లియే(చారల్, 1976), కో హసీనా జబ్



# ఫిబ్రవరి 13న స్వయంభు విడుదల

### భారీ అంచనాలతో నిర్మాణం

ఒక సినిమా.. రెండు సంవత్సరాల కష్టం.. పదుల సంఖ్యలో సెట్స్.. వేల సవాళ్లు..' అంటూ 'స్వయంభు' విడుదల తేదీని ప్రకటించారు హీరో 'నిఖిల్'. ఆయన ప్రధానపాత్రలో భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. సంయుక్త, నభా నటేశ్ కథానాయికలు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న విడుదల కానున్నట్లు తెలుపుతూ వీడియో విడుదల చేశారు. హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పీరియడ్ వార్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' మరోసారి వార్తల్లోకి వచ్చింది. కొంతకాలంగా చిత్ర బృందం నుంచి ఎలాంటి అప్డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహంలో ఉన్నారు. అయితే , ఈ రోజు మేకర్స్ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిఖిల్ ఇప్పుడు మళ్లీ పాన్ వరల్డ్ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. మొదటిసారి దర్శకుడిగా మారుతున్న భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ డ్రామా వచ్చే ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమా మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషలలో మూవీని రిలీజ్ చేయనున్నారు. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని టీమ్ వెల్లడించింది. విడుదల తేదీ ప్రకటించిన సందర్భంగా, మేకర్స్ 'రైజ్ ఆఫ్ స్వయంభు' అనే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిత్రంలోని భారీ స్కేల్, యుద్ధ సన్నివేశాలు, పీరియడ్ సెట్లు, నిఖిల్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ వీడియోతో చిత్రం పై ఉన్న హైప్ మరింత పెరిగింది. త్వరలో ప్రమోషన్లు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్నాయి. ఈ చిత్రంలో సమ్యుక్తా, నభా నటేష్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఇద్దరి పాత్రలు కూడా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్టు సమాచారం. ఈ భారీ చిత్రాన్ని పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత టాగూర్ మధు ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నారు. సినిమాటోగ్రఫీ కె.కె. సెంథిల్ కుమార్ కాగా, ఇప్పటికే భారీ చిత్రాలకు కెమెరా వర్క్ అందించిన ఆయన విజువల్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయి. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. యుద్ధ నేపథ్యం, భారీ సెట్స్, ఇంటెన్స్ కథ, పాన్-వరల్డ్ విడుదల ..ఈ అంశాలన్నీ కూడి 'స్వయంభు'ను నిఖిల్ కెరీర్‌లో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. విడుదల తేదీ అనౌన్స్‌మెంట్ తర్వాత పోస్టర్లు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2026 ఫిబ్రవరి వరకు కొత్త అప్డేట్లు, పోస్టర్లు, ట్రైలర్లు వరుసగా విడుదలయ్యే అవకాశం ఉంది.






# సంక్రాంతి రేసు నుంచి తప్పకున్న నవీన్ పోలిశెట్టి?

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రంనుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా రాజుగారు రావడం లేదని తెలుస్తోంది. చిరంజీవి మన శంకరవర ప్రసాద్ గారు, ప్రభాస్ ది రాజా సాబ్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ జన నాయగన్, శర్వా నంద్ నారీ నారీ నడుమ మురారి లైన్‌లో ఉన్నాయి. ఇక ఇన్ని సినిమాలతో పోటీ తట్టుకోలేక రాజుగారు డ్రాప్ అయ్యారని, సంక్రాంతి రేసు నుంచి నవీన్ తప్పుకున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రమోషన్స్ కూడా మధ్యలోనే ఆపేశారని సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా తెలపనున్నారట. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

## విడుదలకు ముందే పెద్ది రికార్డులు

### చికిరి చికిరి పాటకు వందమిలియన్ వ్యూస్

విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూస్‌ను (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు ఈ పాటలోని హుక్‌స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఇంతమంది దీన్ని రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**